
ధారూరు: గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవాబుపేట: బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో..


దోమ మండల కేంద్రంలో..

మర్పల్లిలో..

మహాత్మా!కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు..

- గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు, చిత్రపటాలకు వినతి పత్రాలు సమర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు పోరాటాలు..
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్, మహేశ్‌రెడ్డి

పరిగి, జనవరి 30: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లన్నింటినీ తుంగలో తొక్కిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికలప్పుడు అలవికాని 420 హామీలిచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. గురువారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని కోరుతూ గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలా గైనా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలిచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల పేరిట బాండ్ పేపర్‌లపై సంతకాలు చేసి మరీ ప్రజలను తప్పుదోవ పట్టించిందని, ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వమే తేదీలు ప్రకటిస్తూ సాగదీయడం తప్ప అమలు చేయడం లేదన్నారు. అనేక సాకులు చెబుతూ హామీలను ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ సర్కారు ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు. వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ఎన్నికలపుడు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న వడ్లకే బోనస్ ప్రకటించడంతోపాటు 25శాతం వడ్లు సైతం కొనలేదని ఆరోపించారు. మహాలక్ష్మి కింద మహిళలకు నెలకు రూ.2500 ఇస్తా మని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ రూ.4000లకు పెంచుతామని చెప్పి ఇప్పటివరకూ చేయలేదని

కోట్‌పల్లి మండల కేంద్రంలో..

తాండూరు: గాంధీవిగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

అన్నారు. రూ.2లక్షలు పంటరుణాలు మాఫీ చేస్తామని ప్రకటించి సగం మందికి సైతం చేయలేదన్నారు. రైతుభరోసా కింద ఎకరాకు సంవత్సరానికి రూ.15వేలని హామీ ఇచ్చి ఏడాది తర్వాత రూ.12వేలని మాట మార్చారని, జనవరి 26వ తేదీన రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో వేస్తామని ప్రకటించి, మండలానికి ఒక గ్రామంలోని వారికే ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి హామీలు అమలు జరిగేలా చూస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కె.వెంకట్‌రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కె.వెంకట్‌రామకృష్ణారెడ్డి, ఆర్.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మేడిద రాజేందర్, ఎస్.భాస్కర్, మలిపెద్ది ప్రభాకర్‌గుప్తా శ్రీనివాస్, బి.రవికుమార్, వారాల రవీంద్ర, బి.రవికుమార్, ఆకారపు రాజు, నాగేశ్వర్, తాహెర్‌అలీ, హన్మంత్‌రెడ్డి, సేవ్యానాయక్, అబ్దుల్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: ఓ మహాత్మా 420 హామీల్లో కొన్నింటినైనా అమలుచేసే తెలివి ఈ ప్రభుత్వానికి ఇవ్వు అంటూ బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రార్థించారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులైన కూడా ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చెయ్యటంలో విఫలం అయిందని మండిపడ్డారు. వాటిని వెంటనే అమలు చేసేందుకు ప్రభుత్వానికి మేలుకొలుపు అయ్యేలా చూడాలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించామన్నారు. రాష్ట్ర సాధన అనంతరం గడిచిన 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రగతి పథంలో నడిచిన తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని గుర్తు చేశారు. కానీ గత ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ కాలం వెల్లదీస్తూ ప్రజలను సర్వేల పేరుతో మోసం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాల్, అనంత్‌రెడ్డి, రామస్వామి, రాములు, కృష్ణారెడ్డి, నాయకులు విజయ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, అశోక్, సురేశ్ పాల్గొన్నారు.

తాండూరు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్ విమర్శించారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ఏర్పడి 420 రోజులైనా... ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లోని హామీలన్నీ గారడీలేనని అర్థమైందన్నారు. పింఛన్‌ను రూ.4 వేలకు పెంచలేదని, తొలి


కులకచర్లలో..

ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి కొలువులు 12,527 మాత్రమే ఇచ్చారన్నారు. యువతకు ఇస్తామన్న రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యా యి..? ఏకకాలంలో రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ ఎంతమందికి అయింది..? రైతు భరోసా ఎక్కడ అని ప్రశ్నించారు. 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నదని విమర్శించారు. ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన రేవంత్... రాష్ట్రంలో ఏమో ఉద్ధరించినట్లు చెప్ప డం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ మాట్లాడుతూ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని జనాల్లో తిరుగుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణతల్లి రూపం మార్చి రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవానికి చెరగని మచ్చ తెచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేవారని... కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో చక్కటి గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నరేందర్‌గౌడ్, అబ్దుల్ సలీం, సందీప్‌రెడ్డి, గుండప్ప, ఇర్షద్, ఇంతియాజ్, వినోద్ తదితరులున్నారు.

హక్కులపై అవగాహన అవసరం

కొడంగల్, జనవరి 30: హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీహరి తెలిపారు. గురువారం మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం ఒక్కటే అన్న విధంగా జీవించి నప్పుడే ప్రశాంత వాతావరణం ఉంటుందన్నారు. సమాజంలో ఉండే సామాజిక రుగ్మతలు, బాల్య వివాహాలు, బాలకార్మికులు, రెండు గ్లాసుల పద్ధతి, అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూ హన్మంత్‌రెడ్డి, కార్యదర్శితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌడాపూర్ ఎంపీడీవోగా సోమలింగం బాధ్యతలు..

కులకచర్ల, జనవరి 30: చౌడాపూర్ మండలం నూతన ఎంపీడీవోగా దోమ ఎంపీవో సోమలింగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. చౌడాపూర్ మండలానికి పూర్తి స్థాయి అధికారులు ఉండాలని మండల ప్రజల నుంచి వస్తున్న వినతులతో జిల్లా అధికారులు మండల పరిషత్ పనులను చౌడాపూర్ నుంచే నిర్వహించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకొని నూతన ఎంపీడీవోను నియమించారు. అదేవిధంగా కులకచర్ల మండలంలో ఎంపీడీవో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రమేశ్‌ను చౌడాపూర్ మండల ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా నియమించడంతో ఆయన కూడా బాధ్యతలు స్వీకరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పరిగి ఎంవీఐ వీరేంద్రనాయక్

విజేతగా నిలిచిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎంవీఐ వీరేంద్రనాయక్

పరిగి, జనవరి 30 : రోడ్డు ప్రమాదాలతో ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రెండు లక్షల మంది చనిపోతున్నారని పరిగి ఎంవీఐ వీరేంద్రనాయక్ పేర్కొన్నారు. ఈ ప్రభావం ఆయా కుటుంబాలపై పడుతున్నదన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం పరిగిలోని తుంకులగడ్డ సాంఘిక సంక్షేమ గురుకులంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాదచారులు తప్పనిసరిగా ఫుట్‌పాత్‌ను ఉపయోగించుకోవాలని, ఫుట్‌పాత్ లేనిచోట ట్రాఫిక్‌కు ఎదురు దిశగా నడవాలన్నారు. జీబ్రా క్రాసింగ్ దగ్గరే రోడ్డును దాటాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలు నడిపించేవారు హెల్మెట్, కార్లు నడిపించేవారు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినపుడు ఎక్కువ గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడతాయని చెప్పారు. వాహనదారులు అప్రమత్తంగా, అతి జాగ్రత్తగా వాహనాలు నడిపించాలని సూచించారు. క్షణం ఏమరుపాటు సైతం ఎంతో నష్టాన్ని చేకూర్చే ప్రమాదముందని, అందువల్ల జాగ్రత్తగా వాహనాలు నడిపించాలని చెప్పారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో పలుచోట్ల రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు భద్రత–పాటించాల్సిన నియమాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ఎంవీఐ వీరేంద్రనాయక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఎంవీఐ కిశోర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

80 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టివేత

పరిగి, జనవరి 30 : పరిగి పట్టణంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు జరిపి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్‌వర్దన్, టాస్క్‌ఫోర్స్ అధికారులు పరిగి పట్టణంలోని విఘ్నేశ్వర ట్రేడర్స్‌పై గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 80 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకొని సీజ్ చేశారు. దీంతోపాటు ప్రణీత్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన

దోమ,జనవరి 30: కుష్ఠువ్యాధి మహమ్మారిని పారద్రోలే వరకు శ్రమించాలని సీహెచ్‌వో విజయలక్ష్మి అన్నారు. గురువారం జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని బాసుపల్లి, దోమ కేజీబీవీ పాఠశాలల్లో దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో ప్రభులింగం, పీహెచ్‌ఎన్ కుసుమకుమారి, ఏఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

కులకచర్ల: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో కుష్ఠు వ్యాధి నివారణపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హెల్త్‌అసిస్టెంట్ వెంకటయ్య, కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి హాజరై కుష్ఠు వ్యాధి నివారణ పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధారూరు: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు కుష్ఠు వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా కుష్ఠువ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్

దోమ: బాసుపల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న వైద్య సిబ్బంది

శాంతి మాట్లాడుతూ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13వరకు జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జీవితం మార్గదర్శకం

యాలాల, జనవరి 30: గాంధీ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని ఎస్సై గిరి అన్నారు. గురువారం గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పోలీస్ స్టేషన్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తీసు కొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని కొని యాడా రు. గాంధీ వర్ధంతి రోజును దేశం మొత్తం షహీద్ దివస్‌గా జరుపుకొంటుందన్నారు. గాంధీ మార్గం అందరికీ ఆదర్శమన్నారు. గాంధీజీ జీవితం మానవాళికి మార్గదర్శకమన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బంట్వారం, జనవరి 30: బంట్వారం ఎంఈవో కార్యాలయంలో టీజీయూఎస్ క్యాలెండర్‌ను ఎంఈవో వెంకటేశ్వర్‌రావు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడు ప్రకాశ్, కార్యదర్శి తుకారాం, ఉపాధ్యాయులు హిరమాన్, ప్రకాశ్, రాజేశ్, చంద్రిక, పరుశురామ్, లోక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రెండు బస్సుల మధ్య ఇరుక్కుపోయిన యువకుడు

యాలాల, జనవరి 30 : బస్సును ఓవర్‌టేక్ చేయబోయి రెండు బస్సుల మధ్య యువకుడు ఇరుక్కుపోయిన ఘటన తాండూరు పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు పట్టణం అయ్యప్ప నగర్‌కు చెందన అశోక్ అనే యువకుడు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచి తాండూరు పట్టణలోనికి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న బస్సును గమనించక ముందు వెళ్తున్న బస్సును ఓవర్‌టేక్ చేయబోయి రెండు బస్సుల మధ్యలో ఇరుక్కుపోయాడు. యువకుడు గాయాలపాలు కావడంతో స్థానికులు బయటకుతీసి అంబులెన్స్‌లో తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. యువకుడికి ప్రాణాపాయం తప్పినప్పటికీ కాలు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి.

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

యాలాల, జనవరి30: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని మూలస్తంభం తండాకు చెందిన తరుణ్ నాయక్ (30) మూడు సంవత్సరాలుగా తాండూరు పట్టణంలోని కొడంగల్ రోడ్డు మార్గంలో రహ్మాన్‌కు చెందిన కట్టెల మండిలో కూలీగా పనిచేస్తున్నాడు. గురువారం తాండూరు పట్టణ పోస్టాఫీసు వద్ద ఉన్న చెట్టు కొమ్మలను నరికేందుకు వచ్చాడు. కొమ్మలను నరుకుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కొమ్మతో సహా తరుణ్ నాయక్ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కుక్క కాటుతో బాలుడికి గాయాలు

సంగారెడ్డి ఆసుపత్రికి తరలింపు

బంట్వారం, జనవరి 30: కుక్క దాడిలో ఓ బాలుడికి తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వడ్డే రాజుకు ఆరేండ్ల కుమారుడు తరుణ్ ఉన్నాడు. మధ్యాహ్నం ఇంటి వద్ద ఆడుకుంటుండగా, అక్కడికి వచ్చిన ఓ కుక్క బాలుడిపైకి ఎగబాకి తీవ్రంగా కరిచింది. దీంతో బాలుడి మొఖంలో దవడ, బుగ్గలపై తీవ్రంగా గాయాలైనాయి. స్థానికంగా సరైన వైద్యం లేదని, వెంటనే 108 అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు అంబులెన్స్ ఈఎన్‌టీ మోహన్, పైలెట్ బాల్‌రాజ్‌లు తెలిపారు. ఇదే విదంగా గతంలో సైతం 15 నుంచి 20మంది వరకు కుక్క కాటుకు గురైనట్లు వారు వివరించారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైనా, కనిష్టంగా అధికారులు ఎలాం టి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

GENERAL PUBLIC NOTICE

The General public is hereby informed that my client **Smt. NAGAMANI VADDADI,** R/o. Chanda Nagar, Hyderabad. She is intending to purchase the Open Plot No. 4 in Sy.No. 89/3 AA1, admeasuring 114.96 Sq. meters, 137.05 Sq.yards, situated at Ward No. 14, Block No. 10, Alampally Village, Vikarabad Municipality and Vikarabad District, Telangana State from one **Sri G.AMARNATH, S/o. Srishailam,** Aged about 25 years, Occ: Bussiness, R/o. 76/15, RGK Colony Vikarabad Mandal and Vikarabad District. **2) Sri THALARI ARUN PRASAD, S/o. T.Shivaraju,** Aged about 26 years Occ: Business, R/o. H.No.4-8-212, Allampally Village, Vikarabad Mandal, Vikarabad District. If anyone have any objection including (the family members of Sri G.AMARNATH and Sri THALARI ARUN PRASAD) in respect of above Plot No. 4 you contact me within the 7 days from the date of this General Public notice.

Sd/- CH.VENKATESH, Advocate
Vikarabad, Ph.No. 9160750916.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీ నలగారి పకీరప్ప, తండ్రి: స్వర్గీయ ఆశప్పగారు తహశీల్దార్, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-509 338 వారిని తేది 10-06-2024 ద్వారా ప్రొసీడింగ్స్ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ RDO, తాండూర్ డివిజన్, వికారాబాద్ జిల్లా సమక్షంలో అప్పీలు ప్రక్రియ ప్రారంభించారు. ప్రతివాదులపై దాఖలు చేయబడిన అప్పీలు: 1) తహశీల్దార్, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా. 2) బుడ్డ వెంకటప్ప, తండ్రి: బుడ్డ సాయప్ప.

ఆస్తి భూములు: ఉడిమేశ్వరం గ్రామం, కొడంగల్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం. 29/23లో విస్తీర్ణం 0.3000 గుంటలు, ఖాతా నెం. 37 మరియు సర్వే నెం. 29/15లో విస్తీర్ణం 0.2900 గుంటలు, ఖాతా నెం. 37కు సంబంధించి తహశీల్దార్, కొడంగల్ మండలం ద్వారా రెవెన్యూ రికార్డుల్లో బుడ్డ వెంకటప్ప పేరు మార్చబడినది.

RDO ప్రొసీడింగ్స్ నుండి సదరు బుడ్డ వెంకటప్ప తప్పించుకొనుటకు సదరు ఆస్తిని విక్రయించుటకు ప్రయత్నిస్తున్నారని నా క్లయింట్‌కు తెలియవచ్చింది.

పైన తెలిపిన సదరు భూమి యాజమాన్యం వివాదం విషయం RDO సమక్షంలో పెండింగ్‌లో ఉన్నందున పైన తెలిపిన ఆస్తికి సంబంధించి బుడ్డ వెంకటప్పతో ఏవిధమైన లావాదేవీ కుదుర్చుకోరాదని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఈ హెచ్చరికను కాదని ఎవరేని ఏదేని లావాదేవీ కుదుర్చుకున్నచో అతను/ఆమె తన స్వంత నష్టపూచీకత్తుపై అలా చేసినవారవుతారు. ఇందునిమిత్తమే ఈ ప్రకటన జారీచేయడమైనది.

ఎన్.అశ్విని, అడ్వకేట్
101, 102 మరియు 114, పారాస్ ఛాంబర్, తెలంగాణ టూరిజం భవన్ ప్రక్కన, హిమాయత్ నగర్, హైదరాబాద్,
మొబైల్: +91-9100428663.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED PLOT

★Wanted Reg. clear Plot 300 Sq.yards Moinabad, Chevella. Genuine Seller may Contact: USA WhatsApp: 8153429593.
NT-337385

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962